క్లుప్తంగా

జయప్రదం చేయండి

లింగాలఘణపురం: సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం కోరారు. గురువారం మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్‌ఎఫ్, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఎంఎస్‌పీ జిల్లా నాయకుడు సందెన రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ శ్యాం మాట్లాడారు. నర్సింగ రవి, సురేశ్, బీమయ్య, అంజయ్య, సోమరాజు, వెంకటయ్య, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు.

జనగామ స్థానానికి పొన్నాల దరఖాస్తు



జనగామ: జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య తరఫున స్థానిక నాయకులు గురువారం గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కు దరఖాస్తు అందించారు.

అర్హులందరికీ ఓటుహక్కు ఉండేలా చూడాలి

చిల్పూరు: సెప్టెంబర్ 19 వరకు గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటుహక్కు ఉండేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు చూడాలని తహసీల్దార్ సరస్వతి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం ఓటర్ లిస్ట్ ముసాయిదాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. డీటీ విమల, ఆర్‌ఐ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, వివిధ పార్టీకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఓటర్లు అవగాహన కలిగి ఉండాలి

బచ్చన్నపేట: శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటర్లు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఓటర్ల సమస్యలను పరిష్కరించడానికి ఈ నెల 26, 27 స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు నమోదుకు ఫారం–6, తాత్కాలిక తొలగింపునకు ఫారం–7, సవరణకు ఫారం–8లను వినియోగించాలని తెలిపారు. ఓటరు నమోదుపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత



రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లికి చెందిన గొంగళ్ల తేజస్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పేదరికంతో చికిత్సకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబ సభ్యులు సమస్య జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. రాంబాబు వెంటనే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేక చొరవతో ఎల్‌ఓసీ మంజూరైంది. ఈ మేరకు రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని గురువారం హనుమకొండలో కడియం ఇంటి వద్ద రాంబాబు బాధితులకు అందజేశారు.

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్



కొడకండ్ల: గిరిజన సంస్కృతికి తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం గుమ్మడిబండ తండాలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ, సర్పంచ్ మంజుల, సోమ రాములు, ఆసీఫ్, సతీష్ పాల్గొన్నారు.

జనగామ రూరల్: తీజ్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం పట్టణంలో గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యం చేశారు. కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత పాల్గొని మాట్లాడారు.

నిబద్ధతతో పని చేస్తేనే గుర్తింపు

బచ్చన్నపేట: ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పని చేసినప్పుడే సరైన గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సహాయకుడిగా పని చేస్తున్న బోయిని నర్సయ్య ఉద్యోగ విరమణ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సయ్య, సిద్దమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, సిబ్బంది పంకజ, కృష్ణకుమారి, నితిన్‌కుమార్, కుటుంబ సభ్యులు అరుణ, శ్రీనివాస్, జ్యోతి, వేణు, భాగ్యలక్ష్మి, శ్రీధర్, స్రవంతి, శ్రీకాంత్, రేవతి, లక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు.

చంద్రయాన్–3 సక్సెస్‌తో హర్షం



దేవరుప్పుల: నేలపై సెల్యూట్ ఇస్రో ఆకృతిలో కూర్చున్న బాలయేసు హైస్కూల్ విద్యార్థులు



జనగామ రూరల్: ఎర్త్, మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ జెండాతో విద్యార్థుల ప్రదర్శన



జనగామ: చంద్రయాన్–3 ల్యాండింగ్ దృశ్యాలను వీక్షిస్తున్న విద్యార్థులు



లింగాలఘణపురం: పీవీఆర్ పాఠశాలలో ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



జఫర్‌గఢ్: ఉప్పుగల్లులో ఇస్రో ఆకారంలో కూర్చొని అభినందనలు తెలుపుతున్న విద్యార్థులు

చంద్రయాన్–3 ప్రయోగం విజయవంతం కావడంతో జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఇస్రో ఆకృతిలో కూర్చొని శాస్త్ర వేత్తలకు అభినందనలు తెలిపారు. విక్రమ్ ల్యాండర్ సేఫ్‌గా జాబిల్లిపై దిగడంతో ఆనందం వ్యక్తం చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు చంద్రయాన్–3పై అవగాహన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. జాతీయ జెండాను చేతబూని ప్రదర్శన నిర్వహించి దేశభక్తిని చాటారు. –సాక్షినెట్‌వర్క్

తండాకు రోడ్డు వేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న తండా వాసులు

నర్మెట: మండలంలోని రత్నతండాకు బీటీ రోడ్డు వేయాలంటూ తండావాసులు గురువారం నిరసన తెలిపారు. ఇప్పలగడ్డ పంచాయతీ పరిధిలోని రత్న తండావాసులు నిత్యావసరాలకోసం ఆగపేట మీదుగా మండల కేంద్రానికి చేరుకుంటారు. ఈక్రమంలో నిరసన చేపట్టిన వారు మాట్లాడుతూ ఏ ఆపద వచ్చినా, పండించిన పంటలను మార్కెట్‌కు తరలించాలన్నా వాహనాలు రాలేక మట్టి గుంతల రోడ్డుతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. గత 20 ఏండ్లుగా కలెక్టర్ మొదలుకుని పలువురు అధికారులకు, ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. అధికారులు తక్షణం స్పందించి తండాకు (2 కిమీ) బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ధరావత్ రాజు, సాల్మన్ రెడ్డి, ముప్పిడి విజయ ప్రతాప్, రమేష్, కాల్‌రాం, బాలు, ప్రవీణ్, మంగియా, చంద్రు , సక్రు, దూద్యా, రెడ్యా, హన్మంతు, రాజ్యా, బూలి, శాంతమ్మ, లక్ష్మి, రుక్కమ్మ, విజయ, సునిత, లలిత, రాజమని వందమంది ఉన్నారు.

ఎంసీహెచ్ ఆవరణలో అల్పాహారం



జనగామ: జనగామ చంపక్‌హిల్స్ ఎంసీహెచ్ హాస్పిటల్ ఆవరణలో గురువారం రాపాక విజయ్ జన్మదినం పురస్కరించుకుని వరుసగా 55వ రోజు ఏర్పాటు చేసిన ఉ చిత అల్పాహార కార్యక్రమాన్ని లయన్స్ జిల్లా 320ఎఫ్ గవర్నర్ వెంకటేశ్వర రావు ప్రారంభించారు. క్లబ్ ప్రతినిధులు జైన రమేష్, రాజశే ఖర్ రెడ్డి, ప్రసాద్ రావు, శ్రీనివాస్ రావు, రవి నాయక్ , యాదగిరి, వేణు గోపాల్, గజ్జి సంతోష్ కుమార్, కృపాకర్, రాజయ్య పాల్గొన్నారు.

ప్రతిష్ఠ మహోత్సవానికి తరలిరావాలి

కొడకండ్ల: సెప్టెంబర్ 4న పాలకుర్తి మండలం వల్మిడిలో నిర్వహించే శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. గురువారం పెద్దబాయితండా శివారులోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రచార రథాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వెంకటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, సోమరాములు, ఆసీఫ్, సత్యనారాయణ, రమేష్, సంపత్‌రావు, ప్రేమ్‌కుమార్, రాజిరెడ్డి, వీరన్న పాల్గొన్నారు.

దేవరుప్పుల: వల్మిడిలోని శ్రీ సీతారాముల విగ్రహ, ఆలయ పునఃప్రతిష్ఠాపన ప్రచార రథయాత్ర పురస్కరించుకొని గొల్లపల్లి, మున్‌పహాడ్, కామారెడ్డిగూడెంలో భక్తజన మండలి భజన చేస్తూ ఇంటింటా బొట్టు, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బస్వ సావిత్రి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర, రైతు బంధు మండల కోఆర్డినేటర్ ఈదునూరి నర్సింహారెడ్డి మాట్లాడారు. సర్పంచ్‌లు కోనేటి సుభాషిణి, వర్రె మధు, బిల్లా అంజమ్మ, ఎంపీటీసీ సభ్యులు జాకీర్, గ్రంథాలయ జిల్లా డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మొలుగూరి రమేష్, ప్రధాన కార్యదర్శి చింత రవి ,అధికార ప్రతినిధి హన్మంతు, ఏల సోమసుందర్, వృక్కోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

బచ్చన్నపేట: పాలకుర్తి నియోజకవర్గం నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఎమ్మెల్యే టికెట్ ఖరారుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను మండల నాయకులు గురువారం కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చెంద్రారెడ్డి, షబ్బీర్, జావీద్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి పనిచేస్తా..



మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

కొడకండ్ల: మాతృ భూమి, ప్రజలపై ప్రేమతో మీతోనే ఉంటూ మీలో ఒకరిగా జీవిస్తూ సేవ చేయాలనే లక్ష్యంతోనే అమెరికా నుండి వచ్చానని, అండగా నిల్చి ఆశీర్వదిస్తే సేవకురాలిగా పాలకుర్తి ప్రజలకు సేవ చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన భారి ర్యాలీలో ఆమె పాల్గొన్న అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ అధ్యక్షతన మార్కండేయ భవనంలో జరిగిన మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణనాయక్, కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, రమేష్, భిక్షపతి,వంశీకృష్ణ,యాకేష్, మనోహర్, శ్రీవర్ధ పాల్గొన్నారు.

ఘన్‌పూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా..



మాట్లాడుతున్న ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఘన్‌పూర్ కాంగ్రెస్ టికెట్‌పై పార్టీ శ్రేణులు ఎవ్వరూ ఎలాంటి అపోహలకు గురికావద్దని, ఈసారి కూడా తానే ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. జగదీష్‌చందర్‌రెడ్డి, శిరీష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన మారేపల్లి శకుంతల ఇటీవల మృతి చెందింది. కాగా, గురువారం టీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేష్, యాదవరెడ్డి, ఊమ్లానాయక్, గాజుల రజని, జక్కుల రాజయ్య, సునీల్, సుప్రియ, కోల రమేష్ ఉన్నారు.

జల్సాల కోసం చోరీ



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగబాబు

బచ్చన్నపేట : స్నేహితులందరూ కలిసి జల్సాల కోసం సులువుగా డబ్బును సంపాదించాలని దేవాలయాల్లో, తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడిన దొంగలను పట్టుకున్నట్లు నర్మెట సీఐ నాగబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నరామన్‌చర్లకు చెందిన అచిన సంపత్, గందమల్ల మనోజ్‌లతో పాటు చీటకోడూరు గ్రామానికి చెందిన రాజు, బాణాపురం గ్రామానికి చెందిన సాయిలు వీరంతా స్నేహితులు. మద్యం, జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బును సంపాదించే మార్గాలను ఎంచుకున్నారు. పలు ఆలయాలు, తాళం వేసిఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడ్డారు. వారిని అరెస్టు చేసి ఒక తులం బంగారం, 27 తులాల వెండి, రూ.20 వేల నగదును స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. చీటకోడూరుకు చెందిన మాచర్ల రాజు పరారీలో ఉన్నాడని, దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఎస్సై సతీష్, కానిస్టేబుల జమాల్, రాకేష్, శ్రీనివాస్‌లను సీఐ నాగబాబు అభినందించారు.

సమస్యలు పరిష్కరించకుంటే గ్రామాల్లోకి రానివ్వం

నర్మెట: విద్యారంగ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలకు వచ్చేనాయకులను యువత అడ్డుకోవాలని తహసీల్ ఎదుట ధర్నాలు చేయాలని ఈసందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

జనగామ రూరల్: మండలంలోని వడ్లకొండ ప్రాథమిక పాఠశాలోని విద్యార్థులకు పట్టణంలోని ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ టీచర్ హిమబిందు రూ. 8వేల విలువచేసే స్టడీ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సత్యనారాయణ, మంతెన వీర నర్సయ్య, మాదవి లత, సుకన్య పాల్గొన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

జనగామ: జనగామ పట్టణంలోని బీరప్పగడ్డ విద్యాభారతి కాన్సెప్ట్(శ్రీ సరస్వతీ) స్కూల్ తో పాటు శ్రీ సంతోషిమాత, బతుకమ్మకుంట శ్రీ దుర్గామాత ఆలయం తదితర ఆలయాల్లో నేడు రెండో శుక్రవారం పురస్కరించుకుని వరలక్ష్మి వ్రతాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి వందలాదిగా మహిళలు హాజరు కానున్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయంలో నేడు (శుక్రవారం) వరలక్ష్మి పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి ఘనపురం ఆనంద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆలయంలో ఉదయం 11 గంటలకు వ్రతాలు ప్రారంభం అవుతాయని ఈ వ్రతాల్లో మహిళలు పాల్గొనాలని కోరారు. వ్రతాలలో పాల్గొనే వారు పూజా సామగ్రి వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

చేయుత

పాలకుర్తి టౌన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనువరాలు లొంక అండమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. గురువారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసరాలు అందజేశారు.

స్నేహితుడికి..

సంక్షిప్త సమాచారం

రఘునాథపల్లి: మండలంలోని కోమళ్లలో తల్లిని కోల్పోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న స్నేహితుడు బొల్లపల్లి చంద్రమౌళిని గురువారం చిన్ననాటి స్నేహితులు పరామర్శించి రూ.26 వేల ఆర్థిక సాయం అందజేశారు. కోమళ్ల, వెంకటాయపాలెంకు చెందిన చిన్ననాటి స్నేహితులు చంద్రమౌళికి మనోధైర్యం కల్పించి ఆర్థికసాయం అందజేసి ఔదార్యం చాటడంపై స్థానికులు అభినందించారు.

పరామర్శ

కొడకండ్ల: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మొండ్రాయి గ్రామానికి చెందిన దొపాటి ఉప్పలయ్య కుటుంబసభ్యులను గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఉపేందర్, సత్తన్న యాదవ్, సాయి, శ్రీనివాస్, నర్సింహచారి, కొమురయ్య, సాయి, ఎల్లయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

పాలకుర్తి టౌన్: గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు యాకుబ్‌నాయక్ విమర్శించారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసిస్తూ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

క్రీడా వస్తువుల అందజేత

జనగామ రూరల్: లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ రాపాక విజయ్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం జనగామ జిల్లాలోని చిక్కులోని గూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడా వస్తువులు అందజేశారు. అలాగే విద్యార్థులకు బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు ఇచ్చారు. జోన్ చైర్మన్ ర మేష్, రాజశేఖర్‌రెడ్డి, సంతోష్, శ్రీనివాస్, రాజయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో టీవీ చోరీ

జనగామ రూరల్: మండలంలోని వెంకిర్యాలలోని ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు టీవీ, ఎలక్ట్రికల్ పరికరాలు కంప్యూటర్‌లోని సీపీయూ, 75 కిలోల బియ్యాన్ని చోరీకి పాల్పడ్డారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జితేందర్ గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. క్లూస్‌టీం ద్వారా విచారణ చేపట్టారు. టీవీ ఇరత సామగ్రి, బియ్యంతో కలిపి రూ.20వేల విలువ ఉంటుందని ఉపాధ్యాయుడు తెలిపారు.

అదనపు సూపరింటెండెంట్ మృతి



ఏవీరాజు(ఫైల్)

జనగామ రూరల్: జిల్లా జెడ్పీ కార్యాలయంలో అదనపు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఏవీరాజు (53)అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కాగా, అయన మృతదేహాన్ని జెడ్పీ సిబ్బంది, ఇతర ప్రజాప్రనిధులు, ఎంపీడీఓ, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు.

పింఛన్ పెంపుతో దివ్యాంగులకు భరోసా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల పాలిట దైవంగా పనిచేస్తున్నారని, ఆసరా పింఛన్ పెంపుతో దివ్యాంగులకు మరింత భరోసా కల్పించారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్‌ను రూ.3,016 నుంచి రూ.4016కు పెంచగా సదరు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక రైతువేదికలో గురువారం నిర్వహించారు. డీఆర్‌డీఓ రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో నిర్వహించిన స్వర్ణవిజయం మండల సమాఖ్య వార్షిక మహాసభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓలు, అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

మూడింటిపై తడిచెత్తే..



మూడు డబ్బాలపై ఒకే తీరులో ఉన్న రాతలను చూపిస్తున్న హైకోర్టు అడ్వకేట్ సాదిక్ అలీ

జనగామ: పనుల నాణ్యతను గాలికి వదిలేసిన జనగామ మున్సిపల్ అధికారులు.. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఏనాడో దూరం పెట్టారనే విమర్శలు ఉన్నాయి. ఆఫీసుకు వస్తున్నామా సాయంత్రం ఇంటికి వెళ్తున్నామా అన్నట్టు పురపాలిక పరిపాలన జరుగుతుంది. డబ్బుల ఖర్చుకు ఆడిట్ ఉండదు, చేసిన లెక్కలకు సమాధానం ఉండని పరిస్థితుల్లో స్వచ్ఛత పేరిట ఏర్పాటు చేస్తున్న డబ్బాలపై రాతలు రోత పుట్టించే విధంగా మారిపోతున్నాయి. పట్టణంలో వాడవాడాలా తడి, పొడి చెత్త వేరుతో పాటు ఇతర వ్యర్థ పదార్థాల కోసం ఆకుపచ్చ, నీలిరంగు, కాషాయం కలర్‌తో ఉన్న మూడు డబ్బాలను ఏర్పాటు చేశారు. మూడు డబ్బాలపై తెలుగులో తడి చెత్త అని రాసి ఉండడంతో పట్టణ ప్రజలు అయోమయానికి గురవుతూ పురపాలిక అధికారుల తీరును తప్పుబడుతున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసే డబ్బాలపై ఇంతటి నిర్లక్ష్యం కనబర్చడం ఏంటని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది ఎండి సాదిక్‌అలీ జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు ఫిర్యాదు చేశారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి రానున్న ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తానని పగటి కలలు కంటున్నారని, అయితే బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ అన్నారు. డివిజన్‌కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి స్వాగతం పలికే క్రమంలో బుధవారం ఘన్‌పూర్‌లో గంటలతరబడి ట్రాఫిక్‌జామ్ చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. లక్ష ఓట్ల మెజార్టీ అంటూ పగటి కలలు కనవద్దని, రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదని, కాంగ్రెస్ పార్టీ విజయబావుటా ఎగురవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకల మల్లేశం, పోలెపల్లి సంపత్‌రెడ్డి, నీల రాకేష్, నాగబండి సంతోష్, కోల శ్రీను, జంపాల శ్రీను, పొన్న శేఖర్, కలకోల రఘు, నీల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ ప్రగతి పథం' బుక్ అందజేత



బుక్ అందజేస్తున్న ఎంపీపీ

లింగాలఘణపురం: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలోని పలు శాఖల అభివృద్ధిపై పొందుపరిచిన 'తెలంగాణ ప్రగతి పథం' అనే పుస్తకాన్ని గురువారం ఎంపీపీ చిట్ల జయశ్రీ మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు అంజేశారు. ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ మల్లికార్జున్, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు పాల్గొన్నారు.